teluguislam.net



# సంకల్పం

## 1వ అంశం : కర్మలు సంకల్పంపైనే ఆధారపడి ఉన్నాయి

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ప్రబోధించగా తాను విన్నానని హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) చెప్పారు: "కర్మలు సంకల్పాలపై ఆధారభూతమై ఉన్నాయి. ప్రతి వ్యక్తికీ తాను సంకల్పించుకున్నదే ప్రాప్తిస్తుంది. ప్రపంచాన్ని పొందే సంకల్పంతో హిజ్రత్ (వలస) చేసిన వానికి ప్రపంచమే ప్రాప్తమవుతుంది. స్త్రీని వివాహమాడే ఉద్దేశంతో హిజ్రత్ చేసిన వానికి స్త్రీయే లభిస్తుంది. కాబట్టి హిజ్రత్ చేసిన వానికి, తాను దేని కోసం హిజ్రత్ చేశాడో అదే (అతనికి) సిద్ధిస్తుంది." దీనిని బుఖారీ పొందుపరిచారు.[1]

## 2వ అంశం : విడాకులిచ్చే ఉద్దేశంతో చూచాయగా చెప్పినాసరే విడాకులైపోతాయి

హజ్రత్ ఆయిషా (ర.అ) కథనం : జౌన్ కూతురు (అస్మా వివాహానంతరం) దైవప్రవక్త (స) వద్దకు తీసుకురాబడింది. ఆయన(స) ఆమెను సమీపించినప్పుడు, 'నేను మీ నుండి అల్లాహ్ శరణు వేడుతున్నాన'ని అంది. దానికి ఆయన(స), 'నీవు మహోన్నతుడైన వాని శరణు వేడావు. కాబట్టి ఇక నీవు నీ ఇంటి వారివద్దకు వెళ్ళవచ్చు" అన్నారు[2] (బుఖారీ)

**వివరణ:** దైవప్రవక్త (స) స్పష్టమైన మాటల్లో విడాకులు ఇవ్వకుండా సంకేత ప్రాయంగా విడాకులిస్తున్నట్లు ప్రకటించారు. "నీ పుట్టింటికి వెళ్ళిపో" అని మాత్రమే చెప్పారు. అలా చెప్పటంలో ఆయన(స) ఉద్దేశం విడాకులివ్వటమే కాబట్టి విడాకులైపోయాయి.

- ఒక వ్యక్తి ఇరాక్ నుండి హజ్రత్ ఉమర్ (రజి)కు లేఖ వ్రాశాడు: (ఆ లేఖలో ఇలావుంది) ఒక వ్యక్తి తన భార్యతో, "నీ త్రాడు నీ మూపురంపైన ఉంది" అన్నాడు. దీనికి సమాధానంగా హజ్రత్ ఉమర్ (రజి) ఇరాక్ పరిపాలకునికి ఉత్తరం వ్రాస్తూ, హజ్జ్‌యాత్ర సందర్భంగా నన్ను కలుసుకోమని ఆ వ్యక్తికి చెప్పండి అని ఆదేశించారు. హజ్రత్ ఉమర్ (రజి) కాబా గృహప్రదక్షిణ చేస్తుండగా ఒక వ్యక్తి వచ్చి సలామ్ చేశాడు."నువ్వెవరివి?"అని ఉమర్(రజి) అడిగారు. 'మక్కాలో కలుసుకోమని మీరు ఆజ్ఞాపించిన వ్యక్తిని' అన్నా డతను. అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఇలా ప్రశ్నించారు:"కాబా ప్రభువును సాక్షిగా పెట్టి నిన్నడుగుతున్నాను. నీవు నీ భార్యతో ఆ విధంగా చెప్పినప్పుడు నీ అంతరంగంలో ఏముందో చెప్పు?" దానికా వ్యక్తి, 'ఓ అమీరుల్ మోమినీన్! తమరు మరోచోట ఎక్కడైనా నా నుండి

---

*1. సంక్షిప్త సహీహ్ బుఖారీ- జుబైదీచే సంకలనం చేయబడినది. హ.నెం.1*

*2. కిత్తాబుత్తలాఖ్*

ప్రమాణం తీసుకుని ఉంటే నిజం చెప్పేవాణ్ణి కాదేమో!(కాని ఇప్పుడు నిజం చెబుతున్నాను) ఆ క్షణంలో నా మనసులో విడాకులివ్వాలన్న సంకల్పమే ఉంది' అన్నాడు. అప్పుడు హజ్రత్ ఉమర్, "పో. నీ సంకల్పం ఈడేరింది" అన్నారు. దీనిని మాలిక్ ఉల్లేఖించారు.[1]

## 3వ అంశం : విడాకులిచ్చే ఉద్దేశమే లేనప్పుడు బలవంతంగా విడాకులిప్పించినా చెల్లదు.

హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సఅసం) ఇలా ప్రబోధించారు: "నా అనుచర సమాజంచేత పొరపాటు వల్లనో, మరుపు వల్లనో, బలాత్కారం కారణంగానో జరిగిపోయిన పనిని అల్లాహ్ క్షమించాడు" - (ఇబ్నుమాజ హ.నెం. 2043, సహీహ్)[2]

---

*1. కిత్తాబుత్తలాఖ్- బాబు మాజాఅ ముఅత్త ఇమామ్ మాలిక్ పేజి నం. 107*

*2. సహీహ్ సుననె ఇబ్నుమాజ లిల్ అల్‌బానీ: మొదటి భాగం-హ.నెం.1662*